నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 12, నవంబర్ 2023 | 16 పేజీలు



## దీపావళి సందడీ

- బంతి పువ్వులకు భారీగా డిమాండ్
- ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి

నల్గొండ, ప్రభాతవార్త : మార్కెట్‌లో దీపావళి పండుగ సందడి నెలకొంది. బట్టల దుకాణాలతో పాటు పువ్వులు,టపాసుల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. పూల ధరలకు ఆకస్మాత్తుగా రెక్కలొచ్చాయి. రెండ్రోజుల నుంచి ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి.



2 లో

బరిలో

# నిలిచేదెవరు....?



## పూర్తి అయిన నామినేషన్ల పర్వం

ఈనెల 15న ఉపసంహరణ | లాభాలు....నష్టాలపై లెక్కలేసుకుంటున్న అభ్యర్థులు

హుజూర్‌నగర్(గరిడేపల్లి) నవంబర్ 11 ప్రభాతవార్త

ఎన్నికల ప్రక్రియలో ప్రధానమైన నామినేషన్ల పర్వం పూర్తియి ్యంది. హుజుర్‌నగర్ నియోజకవర్గంలో 40మంది 70సెట్లను అందచేసిన ట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.నామినేషన్ కోసం ప్రధాన పార్టీలు అభ్యర్థు లకు బిఫాంలు అందించగా స్వతంత్రలు కూడా అనేక మంది ఔత్సా హికులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇక నామినేషన్లను అధికారులు పరిశీలన చేస్తున్నారు. ఈపరిశీలనలో ఎన్నికల నిబంధనల మేరకు ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన వారు ఎన్నికల బరిలో ఉంటారు. నామినేషన్ పత్రల్లో ఎలాంటి తప్పులు దొర్లినా దానిని తిరస్కరిస్తారు. ఈనెల 15న వరకు నామినేషన్ దాఖలు చేసినవారు ఉపసంహరించుకునే అవకాశం ఉంది.

వివరాలు 2 లో..

## జిల్లాలో 9.85 లక్షల ఓటర్లు



- తుంగతుర్తి నియోజకవర్గంలో అధికంగా 2 లక్షల 55 వేల 17మంది ఓటర్లు
- ఓటర్ల తుది జాబితా విడుదల

ప్రభాతవార్త సూర్యాపేట :

సూర్యాపేట జిల్లాలోని 4 నియోజకవర్గాలలో నమోదైన ఓటర్ల తుది జాబితాను అధికారులు విడుదల చేశారు. జిల్లావ్యాప్తంగా 9 లక్షల 85వేల 962 మంది ఓటర్లు నమోదయ్యారు. పురుష ఓటర్లు 4 లక్షల 84వేల 747 మంది, మహిళ ఓటర్లు 5లక్షల 1వేయి 117 మంది, థర్డ్ జెండర్ 58 మంది నమోదయ్యారు.

2వ పేజీలో...

## పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి అందరూ భాగస్వాములు కావాలి

కలెక్టర్ హనుమంతు జండగి



- భువనగిరి సెగ్మెంట్‌లో 257 పోలింగ్ కేంద్రాలు
- ఆలేరు సెగ్మెంట్‌లో 309 పోలింగ్ కేంద్రాలు
- క్షేత్రస్థాయిలో నిఘా బృందాలు

వివరాలు 16 లో..

## స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

కేంద్ర ఎన్నికల పరిశీలకులు



కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమావేశం

వివరాలు 16 లో..

## సాధారణ ఎన్నికల ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలి

పోలీస్ అబ్జర్వేర్ విపుల కుమార్



2

## బరిలో నిలిచేదెవరు....?

మొదటి పేజీ తరువాయి

15వతేది మధ్యాహ్నం 3గంటల వరకు ఉపసంహరణ చేసుకోవచ్చు. అనంతరం బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలను అధికారికంగా ప్రకటిస్తారు. ప్రధానపార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్,బిజెపి, సిపిఎం పార్టీల నుంచి ఆయా పార్టీల నుంచి అభ్యర్థులు నామినేషన్లు వేయగా, కొంతమంది ఇతర పార్టీల నుంచి, ఇండిపెండెంట్‌గా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల అనంతరం ప్రధాన పారీ ్టల అభ్యర్థులు నామినేషన్లు ఇండిపెండెంట్‌గా ఎవరెవరు వేశారు అనే దానిపై ఆరా తీస్తున్నారు. నామినేషన్ వేసిన వారిలో బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారా..ఉంటే ఆఅభ్యర్థి ప్రభావం ఓటర్లపై ఎంతమేరకు ఉంటుందని, ఇతర పార్టీల అభ్యర్థులు ఏపార్టీకి చెందిన ఓట్లను లాగే అవకాశం ఉన్నదనే విషయంపై తర్జనభర్జన పడుతున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు తమకు పడే ఓట్లపై ప్రభావం చూపే అభ్యర్థులను గుర్తించి వారిని బుజ్జగించి నామినేషన్ ఉపసంహరణ చేయించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే వలసదారులతో వచ్చేదెంతో పోయేదెంతో అర్థంకాక ఎవరి లెక్కలు వారు వేసుకుంటు మండలాలు, గ్రామాల వారిగా వివరాలు సేకరిస్తున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థులలో సామాజికంగా ఆర్థికంగా ఉన్నవారయితే వారి సామాజికవర్గం లో ఎంత ప్రభావం ఉంటుంది. దానిలో తమ పార్టీకి నష్టం ఏమైన జరుగుతుందా అనే అంశాలపై కూడా ఆరా తీస్తున్నారు.

### దృష్టి అంతా వ్యతిరేక ఓట్లపైనే

హుజుర్‌నగర్ నియోజకవర్గంలో వ్యతిరేక ఓట్లపై ప్రధాన పార్టీలన్నీ దృష్టి పెట్టాయి. వ్యతిరేక ఓట్లను తగ్గించుకునే ప్రయత్నాలతో పా టు వ్యతిరేక ఓట్లు చీలకుండా తమ పార్టీకే దక్కేవిధంగా పోటిలో ఉన్న అభ్యర్థులు పావులు కదుపుతున్నారు. కొంతమంది నాయకులు పార్టీలను వీడి పక్క పార్టీలోకి చేరినప్పటికి వారివెంట కార్యకర్తలు, ప్రజలు వెళ్లకుండ వారి దృష్టిని మరల్చే ప్రయత్నాలు కూడా అని ్న పార్టీల నాయకులు చేస్తున్నారు. నియోజకవర్గంలో పలు మండలాలకు చెందిన 40 మంది 70 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినప ్ప టికి 15 తేది సాయంత్రం తిరస్కరణలు, ఉపసంహరణలు పూర్తియ్యి ఎంతమంది ఎన్నికల బరిలో ఉంటారనేది తేటతెల్లం కానున్నది.

## కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించిన కేంద్ర ఎన్నికల పరిశీలకులు



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:

జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరుగుతున్నఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు పరిశీలించారు. శనివారం తిప్పర్తి మండలం అనిశెట్టిదుప్పలపల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో ఎని ్నకల కౌంటింగ్ సెంటర్‌లో ఆరు నియోజకవర్గాల ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు కేంద్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం, అవినాష్ చంపావత్, అర్.కన్నన్, ఎన్నికల వ్యయ పరిశీలకులు సతీష్ గురుమూర్తి, డిఎం. నిమ్జే, సంతోష్‌కుమార్, పోలీస్ పరిశీలకులు విజయ్‌సింగ్ మీనా, వినయ్ ఖన్నాలు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, ఎస్‌పి అపూర్వరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కౌంటింగ్ హాల్‌ల ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూంలు, ఇతర ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లు వారికి వివరించారు. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. సువిధ ద్వారా సింగిల్‌విండో పద్దతిన వాహనాలు, ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు ఇతర విషయాలపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్‌ఈ తిరుపతయ్య, ఎస్‌పిడిసిఎల్‌ఎస్‌ఈ చంద్రమోహన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, డిపిఆర్‌ఓ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికల ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలి





పోలీస్ అబ్జర్వేర్ విపుల కుమార్

**భువనగిరి ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికలు 2023 ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లాకు నియమితులైన ఎన్నికల పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన తనతో పాటు జనరల్ అబ్జర్వర్ సి.ఎన్.మహేశ్వరన్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్‌లతో కలిసి జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్లను, క్షేత్రస్థాయిలో బృందాల పనితీరును సమీక్షించారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ఎన్నికల నియమావళి అతిక్రమించకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో విఎస్‌టి, వివిటి, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్‌టి బృంఒదాలు పకడ్బందీగా పనిచేయాలని, పారదర్శకతతో కూడిన ఎన్నికల నిర్వహణకై పాటుపడాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు, చెక్ పోస్టుల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలలో తీసుకుంటున్న భద్రతా చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిలాన రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఓ అమరేందర్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్లకు అవగాహన సదస్సు,ర్యాలీ

**నకిరేకల్, నవంబర్ 11, ప్రభాతవార్త**

నకిరేకల్ నియోజకవర్గంలో బస్ స్టాప్ వద్ద ప్రయాణికులకు ఓటర్లకు సి విజల్ ఆఫ్ వినియోగంపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు. తెలంగాణ చీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఓటర్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రపంచ దేశాలలో అతిపెద్ద దేశం భారతదేశం భారతదేశంలో పౌరులకు రాజ్యాంగం కల్పించిన అది గొప్ప వరమన్నారు. ఓటు హక్కు ఈ హక్కును వినియోగించే విధానంపై భారత సమసమాజ నిర్మాణం బావి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, కావున ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు ఎవరైనా నచ్చకపోయినట్లయితే నోట గుర్తుకు ఓటు వేయాలని, ఓటు హక్కు



వినియోగించుకుని ఓటర్ల శాతం పెంపొందించాలని కోరారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ ఆర్ఐ రాంప్రసాద్, నకిరేకల్ ఎస్ ఐ గోపికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ చిరంజీవి, నకిరేకల్ కోఆర్డినేటర్ అనిల్, కట్ట శ్రీనివాస్ ప్రజలు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 9,85 లక్షల ఓటర్లు

మొదటి పేజీ తరువాయి

హుజూర్‌నగర్ నియోజకవర ్గంలో 2 లక్షల 47వేల 592 మంది ఓటర్లు నమోదయా ్యరు. పురుష ఓటర్లు 1 లక్ష 20 వేల 684 మంది, మహిళ ఓటర్లు 1లక్ష 26వేల 890మంది, థర్డ్ జెండర్ 18 మంది నమోదయ్యారు. కోదాడ నియోజకవర ్గంలో 2లక్షల 41వేయి 554 మంది ఓటర్లు న మోదయ్యారు. పురుష ఓటర్లు 1 లక్షల 18వేల 39 మంది, మహిళ ఓటర్లు 1 లక్ష 23వేల 500 మంది, థర్డ్ జెండర్ 15 మంది నమోదయ్యారు. సూర్యాపేట నియోజకవర ్గంలో 2 లక్షల 41 వేయి 799 మంది ఓటర్లు నమోదయ్యారు. పురుష ఓటర్లు 1 లక్ష 18 వేల 446 మంది, మహిళ ఓటర్లు 1 లక్ష 23 వేల 336 మంది, థర్డ్‌జెండర్ 17 మంది నమోద య్యారు. తుంగతుర్తి నియోజకవర ్గంలో 2 లక్షల 55 వేల 17 మంది ఓటర్లు నమోదయ్యా రు. పురుష ఓటర్లు 1 లక్ష 27 వేల 578 మంది, మహిళ ఓటర్లు 1 లక్ష 27 వేల 431 మంది, థర్డ్ జెండర్ 8 మంది ఓటర్లుగా నమోదయా ్యరు. అత్యధికంగా ఓటర్లు తుంగతుర్తి నియోజకవర ్గంలో ఓటర్లు నమోదు కాగా, అత్యల్పంగా కోదాడ నియోజకవర ్గంలో ఓటర్లు నమోదయ్యారు. ఈనెల 30న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో అధికారులు ఓటర్ల తుది జాబితాను ప్రకటించారు.

## మార్కెట్‌లో దీపావళి సందడీ

మొదటి పేజీ తరువాయి

అలాగే పూజా సామగ్రితో పాటు పండ్లకు గిరాకీ పెరిగింది. దీపావళి పండుగ నేపథ్యంలో ధరలు మండుతున్నాయి. పువ్వులు కిలో రూ.50 నుంచి రూ.100ల పైగా ధరలు పలుకుతున్నాయి.పండుగ వేళ నోములు,ఇండ్లు,దుకాణాలు,కార్యాలయాలతో పాటు అలంకరణలో పూల వినియోగం పెరగడంతో వీటికి బాగా డిమాండ్ ఏర్పడుతోంది.అయితే డిమాండ్‌కు తగిన విధంగా పువ్వులు మార్కెట్‌కు రాకపోవడంతో ధరలను అమాంతం పెంచేసి విక్రయిస్తున్నారు. దీపావళీ పండుగ సందర్భంగా ఎక్కువగా వినియోగించే చామంతి,బంతి పూలు వివిధ ప్రాంతాన నుంచి వ్యాపారులు కొనుగోలు చేసి ఇక్కడకు దిగుమతి చేసుకుంటున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పూలను దిగుబడి చేసుకోవడం వల్ల ట్రాన్స్‌పోర్టు,తదితర ఖర్చుల కారణంగా ధరలు పెరుగుతున్నాయి.

### పూలలో రకాలు ఎన్నో...

చందమామ,రాజావైట్,ఆస్టల్,రెడ్ వంటి ఎన్నో రంగు రంగుల్లో చామంతి పూలు లభిస్తున్నాయి.బంతిలో ఎల్లో,రెడ్‌తో పాటు కాగడం మల్లె,మల్లెపూలు రకరకాల పూలకు భలే డిమాండ్ పలుకుతోంది.కనకాంబరం కొరత వల్ల రూ.600 వరకు ఉన్న పూల ధర ఏకంగా రూ.1200 వరకు ఎగబాకింది.కాగడమల్లె,మల్లె పరిస్థితి కూడా అదేవిధంగా మారింది.అయితే దీపావళికి లక్ష్మిపూజలు పూజలతో పాటు వ్యాపారసమేదాయాలు,గృహ అలంకరణకు ఎక్కువ మొత్తంలో పూలను కొనుగోలు చేస్తున్నారు



# ఈనెల 18న జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం



నల్లగొండ అర్బన్, నవంబర్ 11, ప్రభాతవార్త: గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, సిద్దార్థ యోగ విద్యాలయం, డా. రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదిన జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం నిర్వహిస్తున్నట్లు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతికి మానవాళి విడదీయరాని సంబంధం ఉందని, మనిషి పెరిగిన టెక్నాలజీని మంచికంటే చెడుకి ఎక్కువ వినియోగిస్తున్నాడని, పాశ్చాత్య ఆహారపు అలవాట్లను అలవరచుకొని అనారోగ్య సమస్యల పాలవుతున్నారని తెలిపారు. ప్రకృతి అంటే కన్నతల్లి అని తల్లిపాలల్లో అనారోగ్యం తల్లి ప్రేమలోని అంతటి స్వచ్ఛత ప్రకృతి లభిస్తుందని ప్రకృతితో అందరూ మమేకం కావాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయ బృందం సహకారంతో పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు గాను తేది 15,16న మండల, జిల్లా స్థాయి 18నరాష్ట్ర స్థాయిలో వక్తృత్వ పోటీలను నిర్వహించనున్నట్లు ఇట్టి కార్యక్రమంలో అందరూపాల్గొని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ సాంఘిక శాస్త్రం ఫోరం జిల్లా అధ్యక్షులు శ్లోట్లపల్లి కోటయ్య, డివిజన్ కన్వీనర్ టి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సైదులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, ముఖ్య సలహాదారు యం.వి.గోనారెడ్డి, రాష్ట్ర కోశాధికారి తలకొల పురుషోత్తం రెడ్డి, యం.సురేష్‌గుప్తా, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లినేని రాధాకృష్ణ, పాముల అశోక్ పాల్గొన్నారు.

## ఆంజనేయ, హనుమన్ మాలధారణ గోడ పత్రిక ఆవిష్కరణ

-కాయితీ జితేందర్ రెడ్డి

చింతపల్లి ప్రభాతవార్త: చింతపల్లి మండలం, తీదేడు గ్రామంలో మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి హనుమాన్ మాలధారణ గోడ పత్రికను శనివారం గ్రామంలో రామాలయం రామాలయం గుడి వద్ద తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలధారణ కార్యక్రమం 14వ తారీకు నుండి 17వ తారీకు వరకు మాలధారణ కార్యక్రమం ఉంటుందని, తీదేడు గ్రామంలో ప్రపతి సంవత్సరం జరుపుకునే విధంగా ఈ సంవత్సరం కూడా హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం నిర్వహిచబడుతాయని, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గురు



స్వామి ఏకుల రవి కుమార్, దాసరి శ్రీనివాస్ యాదవ్, కొరివి యాదగిరి, కలగొని రాజశేఖర్ గౌడ్, బొడ్డు ఆంజనేయులు, ఐతమోని మల్లయ్య, శివర్ల కృష్ణ, మర్ల కొండల్, మునగాల అశోక్ చారి, వలమోని వెంకటయ్య, మొరుపోజు రాజు, కొన్రెడ్డి సోమలింగం, మాదగోని కృష్ణ, గంటేల ఆంజనేయులు, దాసరి మల్లయ్య, ఐతమోని ముత్యం, మొరుపోజు కేశవచారి, సందే దేవయ్య, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో గొర్రెలకు మేకలకు పిపిఆర్ టీకాలు

జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో పశువైద్య పశుసంవర్థక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి గొర్రెల మేకల పిపిఆర్ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామంలో శనివారం రూరల్ మండలం ధర్మారం గ్రామంలో శనివారం 9393 గొర్రెలకు 271 మేకలకు టీకాలు వేశారు. జీవాలకు సీజనల్ రోగాలు వ్యాప్తి చెందకుండా పుర్రు రోగం దొబ్బ రోగం సంబంధించిన పిపిఆర్ టీకాలు వేయించుకొని జీవాలను కాపాడుకోవాలని పెంపకం దారులకు పశువైద్యాధికారులు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్స్ కందుకూరి పూర్ణచందర్ రాజేష్, ఆఫీస్ సబార్డినేట్స్ రాజు, అనిత, వెంకటమ్మ సహాయకుడు సంజయ్ గొల్ల కురుమ యాదవ గొర్రెల మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధిత కుటుంబానికి పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన రేగుల బాబు అనే యువకుడు రెండు రోజుల క్రితం కువైట్‌లో అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని వేములవాడ నియోజక వర్గ బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్ శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించేందుకు కృషి చేస్తామన్నారు. మృతుడి పిల్లల భవిష్యత్ చదువు కోసం సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్మికుల బాధలు తీరాలంటే సామాన్యుల పార్టీ అయిన బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తనను గెలిపించాలని అన్నారు. గోలి మోహన్ వెంట నియోజక వర్గ ఉపాధ్యక్షుడు కోరుట్ల రమేష్, చందుర్తి మండలం ప్రధాన కార్యదర్శి ముదిగంపల్లి రాములు, కోశాధికారి బాబు, కార్యదర్శి అశోక్, నితిన్, చిరంజీవి, శివ శంకర్ తదితరులు ఉన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరామర్శ

గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకటి తండ్రి పెద్దవేని మల్లయ్య మృతిచెందగా వారి కుటుంబాన్ని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య శనివారం పరామర్శించారు. మల్లయ్య గత పదమూడు రోజుల క్రితం మృతి చెందగా, విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు మల్లయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, ఎఎంసీ డైరెక్టర్ అభిలాష్, అగ్గతి రాజులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

## వివేకానంద యూత్ సభ్యుల ఆర్థిక సహాయం

కట్టంగూర్, నవంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన మేకరబోయిన పుల్లయ్య గుండె పోటుతో ఆకస్మికంగా మరణించడంతో ఆ కుటుంబ పరిస్థితిని గమనించి గ్రామ వివేకానంద యూత్ సభ్యులు రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తాము ముమ్ముందు ఆ కుటుంబానికి ఎలాంటి సహాయం అవసరమున్నా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సభ్యులు పొన్న రమేష్, గుడుగుంట్ల సాయి, శ్యామల హరీష్, శ్యామల సుందర చైతన్య, నల్లబోలు రాజశేఖర్, సిరిపురం ఉపేందర్, బీసం రవి, తదితరులు సభ్యులు పాల్గొన్నారు.

## డిపాజిట్ దక్కలేదు... అంటే తెలుసా !

**చిట్యాలరూరల్,నవంబర్ 11, ప్రభాతవార్త:** ఎన్నికల్లో అభ్యర్థులకు కనీసం డిపాజిట్ కూడా దక్కలేదనే మాట సాధారణంగా మనం వింటుంటాం. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 34(1) (ఏ) నిబంధన ప్రకారం పోటీచేసే అభ్యర్థులు డబ్బులు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం జనరల్ కేటగిరి వారికి రూ. 10వేలు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ. 5వేలు ఉంది. అభ్యర్థులు ఎన్నికల నామినేషన్ పత్రాలు దాఖలు చేసేటప్పుడు ఈ నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత విజేతలను ప్రకటిస్తారు. పోలైన ఓట్లలో ఆరింట ఒక వంతు (16.6శాతం) తెచ్చుకున్న వారికి డిపాజిట్ చేసిన డబ్బులు తిరిగిచ్చేస్తారు. మిగిలిన వారికి ఆ డబ్బులు తిరిగి ఇవ్వరు రాదు. ఈ పరిస్థితుల్లో నుంచి వచ్చిందే డిపాజిట్ కూడా దక్కలేదు అనే మాట ఏర్పడింది.

## ఘనంగా అబ్దుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాలలో మౌలానా అబ్దుల్ ఖలామ్ ఆజాద్ యూత్ జగిత్యాల అధ్యక్షులు ముజాహిద్ అదిల్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ దినోత్సవం సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొట్టమొదటి విద్యా శఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ అజాద్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మీర్ కాజీం అలీ, నేహాల్, ఇర్ఫాన్ జాఫర్ రషీద్, ఖలీద్ ఖాన్, హాఫిజ్ జియా ఉద్దీన్ అఖిల్, కలిం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ యూత్ సభ్యులు అమేర్ హుస్సేన్ నాజిం, జహిబ్, రియాజ్, వసి, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని వీడుతానని వస్తున్న వార్తలలో వాస్తవం లేదు

## -సర్పంచ్ కొండపల్లి రాణి జాను



అనంతగిరి ప్రభాతవార్త:

తాను బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి చేరబోతున్నట్టు వస్తున్న వార్తలపై వెంకట్రామాపురం గ్రామ సర్పంచ్ కొండపల్లి రాణి జాను స్పందించారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న దుష్ప్రచారాల్లో ఎంత మాత్రమూ నిజం లేదని, ఏ పార్టీ నేతలూ తనను సంప్రదించలేదని పేర్కొన్నారు. కొందరు కావాలనే నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం చరవాణి ద్వారా ప్రభాతవార్తతో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని అన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేసిన కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తామన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తోబుట్టువవులా తనకు అండదండగా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్ధి మల్లయ్య యాదవ్‌తోనే తమ ప్రాయణం కొనసాగుతుందని, ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. మల్లయ్య యాదవ్ మహిళల పట్ల ఎంతో గౌరవప్రదంగా మసులుకుంటారని, కొందరు స్వార్ధంతో పార్టీ వీడిన మహిళ ప్రజాప్రతనిధులు కావాలని మల్లయ్య యాదవ్‌పై విమర్శలు చేస్తున్నారని, అందులో ఏమాత్రం వాస్తవం లేదని తెలిపారు. దళిత సర్పంచ్‌గా తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు కొందరు దుష్ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు పునావృతం అయితే తప్పక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మాదిగల విశ్వరూప మహాసభకు తరలివెళ్ళిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు



మునగాల ప్రభాతవార్త:

మాదిగ, మాదిగ ఉపకులాల 29 సంవత్సరాల సుదీర్ఘ కళ ఆకాంక్ష ఆయన ఎస్సీ వర్గీకరణ సాధించే అంతిమ పోరాటంలో మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో శనివారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మునగాల మండల కేంద్రం నుండి ఎమ్మార్పీఎస్ మునగాల మండల ఇన్చార్జి లంజపల్లి శ్రీను మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరుగుతన్న మాదిగల విశ్వరూప మహాసభకు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, మాదిగ విద్యార్ధులు పెద్ద ఎత్తున తరలివెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా లంజపల్లి శ్రీను మాదిగ మాట్లాడుతూ.. సుదీర్ఘంగా 30 సంవత్సరాల పోరాటం ఫలితంగా శనివారం భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్న మాదిగల విశ్వరూపం మహాసభకు త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చేస్తారని ఆశిస్తున్నాను ఇంత పెద్ద ఎత్తున హైదరాబాద్ మాదిగ ఉప కులాలు అందరూ ఐక్యమై వర్గీకరణ సాధన లక్ష్యంగా మందకృష్ణ మాదిగ ఆలోచన విధానంతో మన అడుగులు ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లంజపల్లి వెంకయ్య, మాతంగి ఏసుబాబు, మిట్టగనుపుల రామయ్య, నెమ్మది నాగయ్య, దార శీను, మచ్చ జానయ్య, నెమ్మది రమేష్, రాయబారపు సుధీర్, చిర్ర అంజయ్య, గద్దల అశోక్, పాతకోట్ల విక్రమ్, చిర్ర విజయశంకర్, మునగలేటి వెంకటేష్, చిర్ర విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల పాఠశాలలో పుస్తక ప్రదర్శన

నడిగూడెం, నవంబర్ 11 ప్రభాతవార్త:



స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన పుస్తక ప్రదర్శన ఆకట్టుకుంది. గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, మ్యాగజైన్స్, కథల పుస్తకాలు, తెలుగు సాహిత్యం, ఐఐటి, జెఈఈ, నీట్, ఎన్‌సిఈఆర్‌టి తదితర పుస్తకాలను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. విద్యార్ధులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలోని గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని దేశంలో మహానుబావుల జీవితచరిత్రను చదివి వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం పట్ల తల్లిదండ్రులు అభినందించారు. గ్రంథాలయ అధికారి సిహెచ్.నాగరాజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.వసంత, ఎ.రేణుక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బైండోవర్ అంటే ఏమిటి?

**చిట్యాలరూరల్,నవంబర్ 11, ప్రభాతవార్త:** ఎన్నికలు వచ్చాయంటే ఎక్కువగా పదం బైండోవర్ పాత నేరస్థులు, రౌడీషీటర్లు, చట్టవ్యతిరేకమన పనులు చేసే వారిని బైండోవర్ చేయడం జరుగుతుంది. అసలు దీని అర్ధం చాలా మందికి తెలియదు. ఒక వ్యక్తి వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని అనుకున్నా ఆవ్యక్తి చర్యలు అనుమానాలకు తావిచ్చినా..పోలీస్‌లు సదరు వ్యక్తిని 110ఈ సెక్షన్ కింద అరెస్టు చేసి తహశీల్దార్ లేదా ఆర్డీవో ఎదుట హాజరుపరుస్తారు. చట్టవ్యతిరేక పనులు, చర్యలు చేపట్టనని బాండ్ పేపర్లపై లిఖితపూర్వకంగా హామీ తీసుకొని సొంత పూచీకత్తుపై విడుదల చేస్తారు. ఈప్రిక్రియనే బైండోవర్ (బ్రాండ్ ఫర్ గుడ్ బిహేవియర్) అంటారు. సదరు వ్యక్తి హామీ తర్వాత కూడా తప్పు చేస్తే పోలీసులు 24 గంటల్లో సదరు వ్యక్తిని అరెస్టు చేసి భారతీయ శిక్షాస్మృతి 107,108,109,110 సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు.

# ఎంఆర్పిఎస్ సభకు వెళ్లిన నేతలు

## -జెండా ఊపి ప్రారంభించిన లాలు నాయక్

చింతపల్లి ప్రభాతవార్త:



హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగు మాదిగ విశ్వరూప మహాసభకు నరేంద్ర మోడీ ముఖ్యఅతిధిగా హాజరు కానున్నారు. శనివారం ఈ సభకు చింతపల్లి మండలం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో బస్సులో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివర్ల రమేష్, బీజేపీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనామోని రాములు, నక్క వెంకటేష్, కుకూడడపు రామకృష్ణ, బొడ్డు మహేష్, కిరణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సందే యేసు మాదిగ, కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

కట్టంగూర్, నవంబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని ఈదులూరుకు చెందిన మేకరబోయిన పుల్లయ్య మృతిచెందడంతో ఆయన కుటుంబానికి శనివారం ఈదులూరు సర్పంచి అయితగోని నారాయణ, మాజీ ఎంపిటిసి చింత వెంకటనర్సులు ఆ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వీరేశం అందించిన రూ.పదివేలను, వారు మరో రూ.పదివేలను కలిసి రూ.20వేలను ఆకుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింత రామదాసు,స్థానిక వార్డ్ నెంబర్ నార్ల అంజమ్మ, నకిరేకంటి వెంకన్న,నలమాధ రవి,కేతమ్మ లింగయ్య,చెల్లపల్లి రాని వెంకన్న,మత్స్య కార్మిక సంగం ఉప సర్పంచ్ నార్ల కిరణ్ కార్యదర్శి తవిటి నాగార్జున, బీసం మహేష్,ముంత యాదగిరి,గద్ధపాటి నరేష్,చింత అశోక్,యూత్ అధ్యక్షుడు నిమ్మనగోటి వెంకన్న,దాసరి సతీష్,నాలమాధ మహేష్,దందెంపల్లి శ్రావణ్ ఈదులూరు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పన్నెండు కాదు ...

# పది అంకెల ఓటరు కార్డే చెల్లుబాటు

**చిట్యాలరూరల్,నవంబర్ 11, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో జారీ చేసిన పాత ఓటర్ గుర్తింపు కార్డుల వివరాలు ప్రస్తుతం అన్‌లైన్‌లో కన్పించడం లేదు. ఈనేపథ్యంలో ఓటర్లు ఆందోళన చెందవద్దని సూచనలు చేస్తూ లేఖలను ఇంటింటికి ఎన్నికల అధికారులు పంపిణీ చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2012కు ముందు ఓటర్లకు 12 అంకెల నెంబర్ ఉండేది. తెలంగాణ ఏర్పడిన తరువాత కొత్త ప్రామాణిక నెంబర్లను కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించింది. ఇవి ఆన్‌లైన్‌లో మాత్రమే కన్పిస్తున్నాయి. ఈ విషయాన్ని ఓటర్లకు లేఖల ద్వారా బిఎల్‌ఓలు ఇంటింటికి అందిస్తున్నారు.

# నిరుపయోగంగా బస్‌షెల్టర్‌లు

నడిగూడెం, నవంబర్ 11 ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలల్లో ఏండ్ల తరబడి బస్ షెల్టర్‌లు నిరుపయోగంగా ఉంటున్నాయి. గ్రామాలకు పల్లెవెలుగు బస్సులు దూరమవ్వడంతో ఈ షెల్టర్‌లను వినియోగించుకునే నాధుడే కరువైయ్యారు. పలు గ్రామాల్లో దాతలు ముందుకు వచ్చి బస్ షెల్టర్‌లను నిర్మించారు. కొన్ని గ్రామాల్లో ప్రభుత్వమే నిర్మించింది. బస్‌లు బంద్ కావడంతో ప్రయాణికులు కూడా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తుండటంతో బస్‌షెల్టర్‌లు నిరుపయోగంగా ఉంటున్నాయి. దశాబ్ధ కాలంగా మండలంలోని వివిధ గ్రామాలకు బస్‌లు తిరగక పోవడంతో ప్రైవేట్ వాహనాల జోరు కొనసాగుతుంది. పలు బస్‌షెల్టర్‌లు దెబ్బతినగా మరికొని బస్‌షెల్టర్లను ప్రైవేట్ వ్యక్తులు ఉపయోగించుకుంటున్నారు. పలువురు సదరు షెల్టర్‌లలో నివాసం ఉంటున్నారు. అధికారులు కూడా బస్‌షెల్టర్ నిర్వహణ విషయంలో పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం మరింత అధ్వానస్థితికి చేరాయి. ఆర్టీసి ఆదాయం రావడం లేదు అనే ఉద్ధేశ్యంతో మండలంలోని గ్రామాలకు బసులను నడపడం నిలిపివేశారు. దీంతో బస్‌షెల్టర్‌ల ఆలనా, పాలన చూసుకునే వారే లేకపోవడంతో లక్ష్యం దెబ్బతింటుంది. ప్రతి ఒక్కరూ స్వంత వాహనాలతో పాటు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో బస్ షెల్టర్‌లు ఉపయోగంలోకి రావడం లేదు.

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

అనంతగిరి ప్రభాతవార్త:

తెలంగాణ శబరిమలగా విరాజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజులపాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం అన్నదాతలుగా కోదాడ రామకృష్ణ విద్యాలయం పూర్వ విద్యార్ధులు రూ,15,116 చెల్లించి దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, యరసాని రవి, పాలిక నరసింహారావు, సైదులు, పవన్ స్వామి, నారపరాజు వినయ్, నరేష్, రమణారెడ్డి, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

*బీబీనగర్, నవంబర్ 11 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు తనవంతు సహాయంగా అదే గ్రామానికి చెందిన మల్కాజిగిరిలో నివాసం ఉంటున్న మార్త సత్తయ్య కుమారుడు మార్త చంద్రమోహన్, మార్త దయానంద్, మార్త కృష్ణల కుటుంబ సభ్యులు ఆలయాన్ని సందర్శించి తనవంతు సహాయంగా రూ.లక్ష పదహారులను విరాళంగా శనివారం అందజేశారు. అదే విధంగా వెంకిర్యాల గ్రామస్తులు సాంబ లింగయ్య-వరలక్ష్మమ్మల కుమారులు సాంబ లక్ష్మయ్య-సుశీల, సాంబ లింగం-విజయ, సాంబ సాయికుమార్-అఖిల, సాంబ ఉదయ్‌కుమార్, ప్రణిత్, యాషిక్‌లు ఆలయ పనులకు సమకూర్చిన రూ.50 వేలను ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు, ధర్మకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, సింగిల్‌విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్‌రెడ్డి,



ధర్మకర్తలు బచ్చు అశోక్‌కుమార్‌గుప్తా, సోము రమేష్ కురుమ, డబ్బీకార్ రాజేశ్వర్, ఆలయ అర్చకులు సముద్రాల శ్రీనాథాచార్యులు, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, టంగుటూరి భరత్, తమ్మలి ఇస్త్రారి యాదవ్, సిలువేరు భానుప్రసాద్, పొట్టినగారి పూస కిట్టు, భద్రి తదితరులున్నారు.

## పరశురామస్వామి ఆలయంలో అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు

*బీబీనగర్, నవంబర్ 11 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలోని పరశురామస్వామి దేవాలయాన్ని భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కొమ్మిడి సుకన్య మృతి పట్ల కుంభం దిగ్భ్రాంతి

*బీబీనగర్, నవంబర్ 11 ప్రభాతవార్త*



భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి సతీమణి కొమ్మిడి సుకన్య శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆమె మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం బ్రాహ్మణపల్లి గ్రామంలో జరుగుతున్న అంత్యక్రియల్లో పాలొగని పార్దీవ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ క్యాక్రమంలో పోత్నాక్ ప్రమోద్‌కుమార్, తంగెళ్లపల్లి రవికుమార్‌రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి తదితరులున్నారు.

## పార్టీ ఏదైనా సరే.... డబ్బులిస్తే జై....

**చిట్యాలరూరల్,నవంబర్ 11, ప్రభాతవార్త:** ఎన్నికలు వచ్చాయంటే ఓటర్లకు డబ్బులు,మధ్యం పంచడం మామూలే. కానీ ఎన్నికల ప్రచారంలో సైతం అభ్యర్థి సందేశం వినడానికి కూడా జనానికి డబ్బులు పంపిణీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రచారం ఎవరైనా డబ్బులు ఇవ్వకుంటే ఇకస్థానిక నాయకుడికి చీవాట్లు తప్పడం లేదు.దీంతో ప్రచారాలకు వెళ్ళాలంటే గ్రామస్థాయి నాయకులు జంకుతున్నారు. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థి ఎన్ని అభివృద్ధి పనులు చేసినా సంక్షేమ పథకాలు అందజేసినా,ప్రజలతో ఎంతో సన్నిహిత్యం ఉన్నా కూడా ప్రచారానికి వచ్చారంటే చాలు డబ్బులు లేనిదే ముందుకు సాగడం లేదు. ఎంత మంది పార్టీ నాయకులు వచ్చినా అందరి వద్ద డబ్బులు తీసుకోవడం షరా మామూలైపోయింది. పార్టీ ఏదైనా నాయకుడేవరైనా ప్రచారానికి వచ్చే అభ్యర్థి వద్దకు జనాన్ని సమీకరించడం కోసం ఒక్కొక్కరికి రూ.200 నుంచి రూ.500 వరకు అందజేసి వారిని ఒక్క చోటుకు చేరుస్తున్నారు. ఒకవేళ డబ్బులు పంచకపోతే ఆ సభకు ఎవరూ రావడం లేదు. ప్రచారం సమయంలో ఎంత హంగామా చేస్తే అంత బాగా ప్రజలను ఆకర్షించుకోవచ్చనే ఆలోచనలతో ప్రచారాలను ఆర్భాటంగా నిర్వహిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్,నవంబర్ 11, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మర్రి నర్సింహా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మృతుడు నర్సింహా కుటుంబ సభ్యుల కోసం సమకూర్చిన రూ. 10వేలు నగదును ట్రస్ట్ సభ్యులు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పోలగాని స్వామి, మర్రి అబ్బయ్య, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, రాచమల్ల వెంకన్న, నరేష్, బోయ స్వామి, మాదగాని నరేష్, ఊగుడు పాండు, శివశెట్టి రమణ, రూపని ఎల్లయ్య, వెంకన్న, మర్రి రమేష్, అశోక్, సత్తయ్య, రొయ్య వెంకయ్య, మందుగుల నర్సింహా, బత్తుల భిక్షం, మర్రి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## మాజి ఎంపిటిసి రామలింగయ్యకు పల్లె రవికుమార్‌గౌడ్ నివాళి

### ...ఆర్థిక సహాయం అందజేత

*చండూరు రూరల్,11నవంబర్,ప్రభాతవార్త:*



బోడంగిపర్తి గ్రామ మాజి ఎంపిటిసి సభ్యులు , కల్లుగీత సొసైటీ నాయకులు , బిఆర్‌ఎస్ పార్టీ నాయకుడు బొమ్మరగోని రామలింగయ్య ముదిరాజ్ శుక్రవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపైనుండి పడి మృతి చెందారు. మృతుడు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం కొన సాగిస్తుండేవాడు. శనివారం రామలింగయ్య భౌతికకాయానికి రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని ఓదార్చి, ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అంత్యకిర్రియల్లో ఆద్యంతం పల్లె రవికుమార్ పాల్గొని తన అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కట్కూరి సత్తయ్య, వట్టికోటి శ్రీనివాస్ మండల నాయకులు సరికొండ ముత్యాలు, పందుల భిక్షం,వరికుప్పల సురేష్, వర్కల అంబేద్కర్, పప్పుల రామలింగయ్య, శంకరయ్య, నిరంజన్,తదితరులు ఉన్నారు.

## నారాయణరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువరు నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 11:*



హాలియా మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి తండ్రి వద్దిరెడ్డి నారాయణరెడ్డి శనివారం గుండెపోటుతో మృతి చెందడంతో బీఅర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్, కాంగ్రెస్ అభ్యర్ది కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీకోటిరెడ్డి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకట్‌రెడ్డికి మనోధైర్యాన్ని కల్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో బీఅర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు సాదం సంపత్ కుమార్, యడవల్లి విజయేందర్‌రెడ్డి, యడవల్లి మహేందర్‌రెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, బాణావత్ బాబురావునాయక్, కుందూరు వెంకట్‌రెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, చెరుపల్లి ముత్యాలు, సురభి రాజంబాబు, సైదులు, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, అల్లి పెద్దిరాజు, బిక్షనాయక్, కూన్‌రడ్డి భాస్కర్‌రెడ్డి, చాపల వెంకన్న,పాల్గొన్నారు.

## కేసిఆర్ సభ కోసం ఏర్పాటు చేస్తున్న పనుల పరిశీలన

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 11:*



ఈనెల 14వ తేదీన హాలియా మున్సిపాలిటీలో నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఅర్ సభ కోసం ఏర్పాటు చేస్తున్న ముమ్మర ఏర్పాట్లను బీఅర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి నోముల భగత్, ఎన్నికల ఇన్‌చార్జ్ ఎంసీ కోటిరెడ్డిలు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా సాగర్ నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో ఏర్పాట్లలో పలు సూచనలు చేశారు. సీఎం సభాస్థలి, పార్కింగ్, హెలిప్యాడ్ ప్రాంతాలను పరిశీలించి సభా ఏర్పాటు పరిశీలకులకు పలు సూచనలుచేశారు. కార్యక్రమంలో మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభకు తరలివెళ్లిన మాదిగలు

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 11:** హైదరాబాద్‌లో పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభకు శనివారం అనుముల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాదిగలు భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈసారైన పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదించి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఅర్‌పీఎస్ మండల ఇన్‌చార్జ్ గడుసు సైదీష్, బూడిద విజయ్, ఊరే వెంకన్న, నకిరేకంటి సైదులు, గార్లపాటి చిన్నశేఖర్, అందుగుల రాజీవ్, లోకాసని విజయ్, బూడిద రవి, రమేష్, ఏసు, మందా సైదులురావుగౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి సంబరాలు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త*

నూతన వెలుగులు తీసుకువచ్చే దీపావళి పండుగ సంబరాలను నేరేడుచర్లలో వాసవి, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో ముందస్తుగా అత్యంత ఉత్సా హంగా జరుపుకున్నారు. శనివారం వాసవి క్లబ్, వనితాక్లబ్ సభ్యులందరు ఒకచోట చేరి సంప్రదాయసిద్ధంగా ఆకర్షణీయంగా దీపాలను అమర్చి సంబరంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనితాక్లబ్ అధ ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతా కోటేశ్వరరావులు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అనే దృక్పథంతో లేని వారికి సహాయం చేయడం కూడా పండుగ కంటే విశిష్టమైనదిగా భావించి చెడు మీద మంచి విజయం సాధించిన దీపావళి రోజున సేవా కార్యక్రమాలు చేపట్టి సంతృప్తి పడాలనే తలంపుతో క్లబ్ సభ్యులు రేపాల జగన్ రాజ్యలక్ష్మి దంపతులు అందజేసిన బ్లాంకెట్లను స్థానిక వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చలికాలం సందర్భంగా అందజేస్తున్నామన్నారు. అనంతరం ఇమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ వసంతలక్ష్మి దంపతుల సహకారం తో ఒక నిరుపేద కుటుంబానికి 25 కేజీల బియ ్యం పంపిణీ చేశామన్నారు. నేరేడుచర్ల




మండల, పట్టణ ప్రజలకు, వాసవి వనితాక్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, మాజీ అధ్యక్షుడు కందిబండశ్రీనివాసరావు, మాజీ అధ్యక్షురాలు కందిబండ నర ్మద, లకుమారపు సువర్ణ, రేపాల రాజ్యలక్ష్మి, సింగిరికొండ ఇందిర, గరిణె రాధిక, చందా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం నూతన కమిటి ఎన్నిక

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త*

బిసిలంతా ఐక్యతతో, కలిసికటు ్టగా ఒకే తాటిపై నిలబడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని బిసి సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ధనుంజయనాయుడుఅన్నారు. నేరేడుచర్లలో శనివారం బిసి సంక్షేమసంఘం సమావేశంలో నూతనంగా బిసి సంక్షేమసంఘం మండల అధ్యక్షునిగా కమ్మంపాటి కుమార్‌గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి మధు వర్మ, జిల్లా సహాయ కార్యదర్శిగా అంబటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా మడ్డి నరేష్, మండల కోశాధికారిగావెన్నం సురేష్ నాయుడు, జనరల్ సెక్రటరీగా బొల్లం గోపి, చెనగాని విజయ్‌కుమార్‌లకు బిసి సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ధనుంజయనాయుడు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ గతంతో పోల్చుకుంటే బిసిలు ఎంతో ఐక్యత సాధించారని ఇది హర్షించదగ్గ పరిణామం, మరింత వేగంగా వడి



వడిగా అడుగులు వేయాలని భవిష్యత్‌లో బిసిలదే రాజ్యాధికారం కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చింతల శ్రీకాంత్, బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నాయకులు రావులసత్యం, సిరికొండ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సమంజసం కాదు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త*



దేశంలో ఎస్సీ వర్గీకరణ అంశం సు ప్రీంకోర్టు కొట్టివేసినా ప్రధాని మోదీ, తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ఎన్నికల లబ్ది కోసం మాల, మాదిగలమధ్య మళ్లీ వర్గీకరణ అంశం తీసుకొని వచ్చి రాజకీయంగా ఓట్ల లబ్ది పొందాలని చూస్తున్నారని పివి.రావు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మమాళ్ల నర్సి ంహారావు అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పివి.రావు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎసీ ్స వర్గీకరణ అంశం చెల్లదని తీర్పు ఇచ్చిందని దేశంలోని రాజకీయ నాయకులు సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలన్నారు. ఇపుడు మళ్లీ రాజకీయ లబ్ది కోసం వర్గీకరణ అంశాన్ని నాయకులు తీసుకొని వస్తే మొత్తం మాలలు ఐక్యమై రాజకీయ పార్టీలకు గుణపాఠం చెపుతామని హెచ ్చరించారు. ఈ కార ్యక్రమంలో సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, శీలం స్వరూ ప, అంతటి జ్యోతి, సాల్మన్‌రాజు, నాగార్జున, నరేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

*మిర్యాలగూడ,నవంబర్ 11 ప్రభాతవార్త*

దీపావళి పండుగను పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి పండుగ జంరుపుకోవడం అనావళి పర్వ దినాన్ని జరుపుకొని సుఖ శాంతులు పొందాలని కోరారు.



# శివాలయానికి ప్లాస్టిక్ పీటలు అందజేత

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్‌లోని శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామివారి ఆలయానికి పట్టణానికి చెందిన వట్టికూటి వెంకటేశ్వర్లుగౌడ్ పద్మ దంపతులు శనివారం ప్లాస్టిక్ పీటలను ఆలయ అర్చకులు రవికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు, పెద్దలు సౌకర్యార్థం కూర్చోవడానికి వీలుగా ఉంటుందని 10 పీటలను అందజేసినటు ్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఎరగాని శ్రీనివాస్‌గౌడ్, బెల్లంకొండ రమేష్, దొడ్డా శివకుమార్, రాము, సాయి, రవి, మధు, సిద్ధు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*కొండమల్లేపల్లి 11 ప్రభాతవార్త*



చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండమల్లేపల్లి పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని పచ్చర్లబావి గూడానికి చెందిన నర్రా యాదయ్య(52) శుక్రవారం నాడు తన పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై దేవరకొండకు వెళ్లి కొండమల్లేపల్లికి తిరిగి వస్తుండగా కొలుముంతల్‌పహాడ్ గ్రామ సమీ పంలోకి రాగానే ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బలమైన గాయాలు కావడంతో హుటాహుటిన దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పటల్లో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మృతుడు కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామానికి నీటి సరఫరా అందించే విభాగంలో విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానిక ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# ఘనంగా ధన్వంతరీ దేవి జయంతి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త*



నేరేడుచర్లలో నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శనివారం ధన్వంతరీ దేవి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద నాయి బ్రాహ ్మణుల కులదేవత ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులరి ్పంచారు. అనంతరం పలువురు నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ భారతదేశంలో మొట్ట మొదటి ఆయుర్వేదిక మూలపురుషుడి దేవతగా వైద్య నారాయణ భారతదేశ ప్రజలు ఆయుర్వేదికగా పేరుపొందిన నాయి బ్రాహణుడు మొదటి సర్జ ్న్‌గా పేరు పొందాడు. ఆధునికయుగంలో ప్రజల ఆరోగ్యానికి మూల ఆయుర్వేదిక్‌ని పరిచయం చేసివైద్యబ్రాహ్మణులు, నాద బ్రాహ్మణులు, క్షురకులు, మంత్రసానులు, ఆధునికయుగంలో ఇపుడున్న వైద్య విధానానికి ముందుగానే నాయి బ్రాహ్మణులు ఆయుర్వేదికంగా మూలపురుషులు. కళ్యాణాలకు, శుభకార్యాలకు నాయిలు ముందు భారతదేశానికి వైద్యాన్ని అందించారు. ఈ కార్య క్రమంలో నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షుడు మొగరాల వాసు, ప్రధానకార్యదర్శి కాపర్తి శ్రీను, గౌరవ అధ్యక్షులు మొగరాల సత్యనారాయణ, కోశాధికారి మేడిపల్లి నాగయ్య, హుజూర్‌నగర్‌నియోజకవర్గయూత్ లీడర్ మిడిసినమెట్ల సతీష్, సమ్మెట వెంకన్న, కార్తీక్, పేరూరి శివ, నాగరాజు, వెంకన్న, మిడిసినమెట్ల కృష్ణ, వీరబాబు, ఉదయ్, సుందర్, నా గయ ్య, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవం

*మేళ్ళచెరువు నవంబర్ 11 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ ఉత్స వం అత్యంత ఘనంగా జరిగింది. గణపతి ఆరాధాన, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, పుష్ప అలంకరణ, పట్టువస్త్రముల సమర ్పణ, మాంగల్యధారణ, జిలకర బెల్లం, తలంబ్రాలు, పంచ హారతులు, విశేష అర్చనలు, పూజలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు కన్నుల పండువగా జరిగాయి. ఈకార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మండలంలో నాలుగు సమస్యాత్మక గ్రామాలు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలో నాలుగు సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు నేరేడుచర్ల ఎస్ఐ పి.పరమేష్ తెలిపారు. మండలంలోని పెంచికల్‌దిన్న, మేడారం, కల్లూరు, దిర్శించర్ల గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి శాంతి భద్రతలు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు

# నేత్రదాన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ క్రైం,నవంబర్ 11 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలో ఐబ్యాంక్ అఫ్ ఇండియాకు అనుబంధంగా డైమండ్ నేత్ర బ్యాంక్ సమాచార కేంద్రం (ఐరెట్రివల్‌సెంటర్)ను కేంద్రం వ్యవస్థాపకులు లయన్స్‌క్లడ్ డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్(డైమండ్)తో కలిసి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడలో నేత్రదానం చేసే వారి సౌకర్యం ఐఅసోసియేషన్ అఫ్ ఇండియాకు అనుబంధంగా నేత్ర సమాచార కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు పట్టణంలో మరణాంతరం సుమారు 45 మంది నుండి నేత్రాలను సేకరించినట్లు తెలిపారు. నేత్రదానం చేసే వారి సమాచారాన్ని కేంద్రానికి తెలియజేస్తే వెంటనే హైద్రాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌కు సమాచారం ఇచ్చి సాంకేతితక నిపుణులతో వచ్చి నేత్రాలను ఎలాంటి ఖర్చు లేకుండా తీసుకెళ్తారన్నారు. అదే అసుపత్రిలో ఎలాంటి ఖర్చు లేకుండా అవసరమున్న వారికి మార్పిడి చేస్తారన్నారు. నేత్రదానం చేసి చూపు ప్రసాదించాలని కోరారు. కేంద్రంలో 24గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. అగర్వాల్ హాస్పిటల్ సాంకేతిక నిపుణులు రాజీవ్‌కుమార్,



పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ దేశంలో 13 మిలియన్ల మంది అంధత్వం బాధపడుతున్నారని, ఏటా 56 వేల నుండి 86వేల మంది మాత్రం నేత్రదానం చేస్తున్నారని, మార్పిడి అనంతరం వాటిలో 50శాతం సఫలం కావడం లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కోల సైదులుముదిరాజ్, మిట్టపల్లి విజయ్‌భాస్కర్, బిఎంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో లైన్‌మెన్ మృతి

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 11 ప్రభాతవార్త

విద్యుత్‌షాక్‌తో లైన్‌మెన్ మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ దోరేపల్లి నర్సింహులుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని అవంతీపురం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న కట్టా రామారావు(52) విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో మరమ్మతులు చేస్తుండగా అకస్మికంగా విద్యుత్‌షాక్‌కు గురైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యుత్ గ్రామీణ ఎఇ ధనావత్ కిషన్‌లాల్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని క్షతగ్రాతులను వైద్య చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో మిర్యాలగూడకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడులున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు.మృతుడి స్వస్థలం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామం. కట్టా రామారావు మృత దేహాన్ని స్వగ్రామం పెం చికల్‌దిన్నెకు తరలించి అంత్యక్రియలు నిర్వ హిం చారు. రా మారావు మ ృతదే హా న్ని సం దర్శించిన వారిలో డిఇ వెం కటేశ్వర్లు, ఎడిఇ కోడిరెక్క రవి కు మార్, లైన్‌మెన్‌లు రాజేశ్వర్‌రావు, దాస్,అశోక్‌లున్నారు.



**ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ:**

విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన లైన్‌మెన్ కట్టా రామారావు మృ తద ేహాన్ని శనివారం ఏరియా అసుపత్రిలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సందర్శించి కుటుంబ స భ్యులను పరామర్శించి ఘటన వి వరాలను అడిగి తెలుసుకున్నారు. మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోశనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమందిభక్తుల నడు మ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకు లు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వాహన తనిఖీల్లో 6 లీటర్‌ల మద్యం పట్టివేత

మోత్కూరు, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపాలిటీలోని దాచారం గ్రామ పరిధిలో వాహన తనిఖీలు చేయడం జరిగింది. వాహన తనిఖీలలో అనుమానస్పదంగా వస్తున్న ఆపి ఆరా తీయగా పొందన లేని సమాధానం చెప్పడంతో తనిఖీలు చేశారు. దీంతో వాహనదారుడి వద్ద 6 లీటర్‌ల మద్యం లభ్యమైంది. వెంటనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడి పేరు నోముల శ్రీనివాస్‌గా తేలిందని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీ.హెచ్.చంద్రశేఖర్ తెలియజేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి 6 లీటర్‌ల మద్యాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఉరి వేసుకుని మహిళా మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మం డలం మాదాపూర్ గ్రామంలో శని వారం చోటు చేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్ గ్రామానికి చెందిన దువ్వల లావణ్య(23) గృహిణి శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# వరి కొయ్యలను కాల్చటంపై రైతులకు అవగాహన కల్పించాలి

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



రైతులు వరిపంటలు కోసిన తరువాత కొయ్యలు తగు లపెటడంతో కలిగే నష్టాలపైన వారికి వ్యవసాయ అధికారులు తగిన విధంగా అవగాహన కల్పి ంచాలని పలువురు రైతులు వ్యవ సాయ అధకారులను కోరుత ున్నారు. వరికొయ్యలను కాల్చటంతో భూమిలోపలి పోరల్లో మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అదేవిదంగా కాల్చటం మూలంగా వచ్చే పోగతో కాలుష్యం దెబ్బతింటుందని వారు పేర్కొన్నారు. దీనిపైన అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# ప్రాజెక్టులతో రాష్ట్రంలో మత్స్యరంగం అభివృద్ధి

## రాష్ట్ర ఫిషరిస్ ఫెడరేషన్ చైర్మన్ రవిందర్

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్మించిన ప్రాజెక్టులతో మత్సరంగం పూర్తిస్థాయిలో అబివృద్ధి చెందినదని మత్సరంగ మౌళిక వసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యికోట్ల నిధులు వెచ్చించిందని రాష్ట్ర ఫిషరిస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవిందర్ అన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మత్సరంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. 2లక్షల టన్నుల ఉత్పత్తి ఉన్న చేపలు ఏకంగా 4.37లక్షల టన్నుల ఉత్పత్తికి పెరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో




పాటు అనుబంధంగా ఉన్న రిజర్వాయర్లతో గతంలో కన్నా 3లక్షల హెక్టార్ల విస్తీర్ణం చేపలు పట్టేందుకు పెరిగిందన్నారు. ఇదే ఉపాధిగా ఉన్నవారికి బిఆర్ఎస్ ప్రభుత్వం మౌళిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టిందన్నారు. రూ.1000కోట్లతో రాష్ట్రంలోని మత్సకారులకు మోపెడ్,బోలేరో లాంటి వాహనాలు అందించిందన్నారు. వీటికోసం గత 8సంవత్సరాల నుండి రూ. 580కోట్లు ఖరుృచేయగా 33వేల కోట్ల విలువైన చేపల ఉత్పత్తిని సాధించుకోగలిగామన్నారు. చేపలను ఉత్పత్తిచేయటంతో పాటు ఏలాంటి రుసుము లేకుండా వాటిని మత్సకారులకే అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందన్నారు. మత్సరంగాన్ని మరింత అభివృద్ధి చేయటానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక ప్రణాళికతో ఉన్నారని అన్నారు. గోదావరి పరివామక ప్రాంతాన్ని ఫిషరిస్ కారిడార్‌గా ఏర్పాటు చేయటానికి కృషిచేస్తున్నామని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీ నేపథ్యంలో ఇక్కడ చేపల అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయటానికి కృషిచేస్తామన్నారు. ముదిరాజ్‌లకు ప్రతే ్యక గుర్తింపు ఇచ్చింది కెసిఆర్ ప్రభుత్వమేనని అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేదనే అపవాదుతో కొంతమంది ఆరోపణలు చేస్తున్నారని సిట్టింగ్‌లకు టికెట్లు ఇవ్వటంతో ముదిరాజ్‌లకు అవకాశం రాలేదని వారందరికి నామినేటెడ్ పదవులు వచ్చే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చూస్తాడన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం జిల్లా అద్యక్షుడు పిల్లి శేఖర్, ముత్తారం అధ్యక్షులు నూనే కుమార్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి శివరాజ్ ముదిరాజ్, పిడుగు భూమయ్య ముదిరాజ్, రెడ్డి శేఖర్, అనవేన మల్లేష్ పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి : కేంద్ర ఎన్నికల పరిశీలకులు

**–ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, పోలీస్ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఎస్పి, నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమావేశం**



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరుగనున్న ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అనా న్నరు. శనివారం కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు, కె.బాలసుబ్రహ్మణ్యం, అవినాష్ చంపావత్, ఆర్.కన్నన్, వ్యయ పరిశీలకులు సతీష్‌గురుమూర్తి, డిఎం నిమ్జే, సంతోష్‌కుమార్, పోలీస్ పరిశీలకులు విజయ్‌సింగ్ మీనా, వినీత్ కన్నాలు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, ఎస్‌పి అపూర్వరావు, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌తో కలిసి, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. నోడల్ అధికారులు వారీగా వారు నిర్వహిస్తున్న ఎన్నికల పనులు తెలుసుకున్నారు. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం, పోలీస్ పరిశీలకులు, విజయ్‌సింగ్ మీనాలు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీస్ , రెవిన్యూ, ఎంసిసి, ఎఫ్‌ఎస్‌టిటీంలు ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై గట్టి నిఘా ఉంచాలని, వాహనాలు, లౌడ్ స్పీకర్లు అనుమతులు పరిశీలించాలని అన్నారు. ఎన్నికల కంట్రోల్ రూం విస్తృత ప్రచారం గావించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రజా ప్రాతినిధ్యం చట్టం ప్రకారం కరపత్రాలు ముద్రణ చేసేటప్పుడు పబ్లిషర్, ప్రింటర్ నిబంధనలు పాటించాలని ప్రచురణ కర్త, ప్రింటర్ పేరు, ఎన్ని కాపీలు ముద్రిస్తున్నారు వివరాలు ప్రచురించాలని అన్నారు. ఎన్నికల సిబ ్బందికి శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ ్యమని, శిక్షణా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. మెటీరియల్ పంపిణీ, ఈవిఎం, వివిప్యాట్‌ల ఉపయోగించే విధానంపై పోలింగ్ సిబ్బందికి శిక్షణా ద్వారా అవగాహన కలిగించాలని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి, అత్యవసర సర్వీస్‌లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఓటు హక్కు అవకాశం కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజు మాక్‌పోల్ నిర్వహించి తొలగించాలని అన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు రిటర్నింగ్ అధికారి నుండి వాహనాలు, ర్యాలీలు, సమావేశాలక అనుమతులు తీసుకోవాలని అన్నారు. అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులను, మోడల్ కోడ్ అమలును ఎఫ్‌ఎస్‌టి, విఎస్‌టిటీంలు పరిశీలించాలని, అనుమతి లేకుండా ఉల్లంఘనలకు పాల్పడకుండా చూడాలని అన్నారు. అభ్యర్థులు లౌడ్ స్పీకర్‌లకు అనుమతి తీసుకుని శబ్ధ కాలుష్యం లేకుండా శబ్ధ తీవ్రత డెసిబిల్స్‌పై సమయం పాటించేలా పోలీస్ మానిటర్ చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నామినేషన్ గడువు శుక్రవారంతో ముగిసిందని, నామినేషన్ వేసిన అభ్యర్థుల యొక్క ఫారాలను ఈనెల 13న స్క్రూటీని చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 15వ తేదీన అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఉందని తెలిపారు. ఈనెల 30వ తేదీన ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 3వ తేదీన ఉదయం 8గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభిస్తామని అన్నారు. జిల్లాలో నవంబర్ 1 నాటికి మొత్తం 14,45,855 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మొత ం 1766 పోలింగ్ స్టేషన్లో ఉండగా, పట్టణ ప్రాంతాలలో 356, గ్రామీణ ప్రాంతాలలో 1410 ఉన్నట్లు తెలిపారు. అంతేగాక ఓటింగ్‌శాతం పెంచడానికి ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రతి నియోజకవర్గానికి 5 పోలింగ్ స్టేషన్ల చొప్పున ఆరు నియోజకవర్గాలలో మొత్తం పోలింగ్ కేంద్రాలు మహిళలు నిర్వహిస్తారని, నియోజకవర్గం 5 చొప్పున ఆరు నియోజకవర్గాల్లో మొత్తం 30 పోలింగ్ కేంద్రాలు మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసు ్తన్నట్లు, నియోజకవర్గంకు ఒకటి చొప్పున ఆరు నియోజకవర్గాల్లో ఆరు పోలింగ్ కేంద్రాలు పిడబ్ల్యూడి సిబ్బంది నిర్వహిస్తారని, నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత ్తం ఆరు నియోజకవర్గాల్లో 6 పోలింగ్ కేంద్రాలు యువత నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 521పోలింగ్ కేంద్రాలు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు అనుసరించి వెబ్‌కాస్టింగ్, మైకో అబ్జార్వర్‌లు, వీడియోగ్రఫీ నిర్వహిస్తామని అన్నారు. మోడల్ కోడ్ అమలు, ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు ఎంసిసి, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీమ్స్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనల అనుమతి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పెయిడ్ న్యూస్ పరిశీలనకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ పనిచేస్తున్నట్లు తెలిపారు. పోలీస్, ఎఫ్‌ఎస్‌టిటీంల తనిఖీలో పట్టుబడిన నగదు, వస్తువులకు సంబంధించి ఆధారాలు పరిశీలించి విడుదల చేయుటకు డిస్టిక్ గ్రీవెన్స్ కమిటీ, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందికి మ్యాన్ పవర్ మెనేజ్‌మెంట్, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన వెబ్‌కాస్టింగ్ టీమ్, సెక్టార్ ఆఫీసర్స్ పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఆరు నియోజకవర్గ కేంద్రాలలో ఇప్పటికి పోలిగ్ సిబ్బందికి మొదటి దశ, రెండవ దశ ద్వారా ఎన్నికల సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. మూడవ ట్రైనింగ్‌కుఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫాం 12డి ద్వారా 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు , కోవిడ్ పేషెంట్లకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుండి ఓటు వేసే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి, ఎసెన్షియల్ సర్వీస్ ఓటర్లకు నియోజకవర్గ కేంద్రాల్లో పెసిలిటేషన్ సెంటర్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఏర్పాటు చేసు ్తన్నట్లు తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పట్టుబడిన నగదు, బంగారం, వెండి ఇతర వస్తువులు 226 కేసులకు సంబంధించి 33కోట్ల85 లక్షల95వేల263 రూపాయలు గాను, 224 కేసుల్లో 33కోట్ల83 లక్షల46వేల263 విలువ గల నగదు, వస్తువులు కమిటీ ఆధారాలు పరిశీలించి విడుల చేసినట్లు వివరించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు సంబంధించి సివిజిల్‌యాప్ ద్వారా 303 ఫిర్యాదుల రాగా పరిష్కారం చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలలో ఆర్‌ఓ ఆఫీసుల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు చర్యలను ఇప్పటికే పూర్తి చేసినట్లు ఆమె వివరించారు. ప్రతి నియోజకవర్గానికి డిఎస్‌పి స్థాయి అదికారి ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌శాఖ తరపున ప్లైయింగ్ సా ్వడ్‌లు , చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ బందోబస్తుకు సెంట్రల్ ఫోర్స్‌తో కలిసి పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సమావేశం అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎలక్షన్ కంట్రోల్ రూం ఎన్నికల పరిశీలకులు తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ప్రజలు 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి అందరూ భాగస్వాములు కావాలి





## కలెక్టర్ హనుమంతు జండగి

**–భువనగిరి సిగ్మెంట్‌లో 257 పోలింగ్ కేంద్రాలు**

**– ఆలేరు సెగ్మెంట్‌లో 309 పోలింగ్ కేంద్రాలు**

**– క్షేత్రస్థాయిలో నిఘా బృందాలు**

**– 100 నిమిషాలలో ఫిర్యాదుల పరిష్కారం**

**భువనగిరి, ప్రభాతవార్త :** పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించబడే ఎన్నికలలో అందరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటింగ్ శాతం పెంచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే కోరారు. శనివారం ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాకు నియమించబడిన జనరల్ అబ్జర్వర్ సీ.ఎస్ మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల కుమార్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేష్‌కుమార్‌లతో జిల్లా కలెక్టర్ కలెక్టర్ మీడియాతో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. పారదర్శకమైన, ప్రశాంతం వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అబ్జర్వర్స్ వచ్చారని, వివిధ స్థాయిలో జరిగే ఎన్నికల నిర్వహణను వారు పరిశీలిస్తున్నారని, వారు నేరుగా ఎన్నికల కమీషన్‌తో సంబంధాలు కలిగి ఉంటారని తెలిపారు. జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలైన ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలు, భువనగిరి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలతో మొత్తం 566 పోలింగ్ కేంద్రాలు 401 లోకేషన్‌ల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత అక్టోబర్ 1వ తేదీన వరకు ఓటరు నమోదుకు అవకాశం కల్పించినందున యువ ఓటర్లు నమోదు అయ్యారని, 80 సంవత్సరాల పైబడిన వయస్సు వారికి, దివ్యాంగులకు ఇంటి వద్ద నుండే ఓటు వేసేందుకు కమీషన్ అనుమతించినందున జిల్లాలో 12 –డీ ఫామ్ ద్వారా 366 సీనియర్ సిటిజెన్స్, 284 మంది దివ్యాంగులు ధరఖాస్తు చేశారని, వారికి ఇంటి వద్దనే ఓటు వేసేందుకు ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహిస్తున్న వారిలో ఇప్పటి వరకు 3,912 మంది పోస్టర్ బ్యాలెట్ కోసం 12 –డీ ద్వారా ధరఖాస్తు చేశారని, వాటిని నియోజకవర్గాల వారిగా పంపించడం జరుగుతుందని, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాలలో వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేస్తారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సీ–విజిల్, ఓటింగ్ శాతం పెంచడంపై జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఎక్కడైనా, ఎవరైనా నియమావళిని అతిక్రమిస్తే సీ–విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలని, వంద నిమిషాలలో ఫిర్యాదును పరిష్కరించడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో నిఘా కేంద్రాలు పకడ్బందీగా పనిచేస్తున్నాయని, అంతేకాకుండా 1950 నెంబర్‌కు కూడా ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడినా మార్గదర్శకాల మేరకు వాహనాలను కూడా సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన వాహానాలను కూడా సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, క్షేత్రస్థాయిలో స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా ఓటరు చైతన్యంపై, తమ ఓటు విశిష్టతపై కళాబృందాలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఈ నెల 17వ తేదీ సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్ధులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నియమ నిబంధణలను వివరించడం జరుగుతంఉదని తెలిపారు. ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సీ.ఎన్.మహేశ్వరన్ ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్టేట్ ఛాంబర్‌లో అందుబాటులో ఉంటారని, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై వారిని కలవవచ్చునని, అంతేకాకుండా వారి మొబైల్ నెంబర్‌కు 8519942273 ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. అలాగే పోలీసు అబ్జర్వర్ విపుల కుమార్ 8977073601, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేష్‌కుమార్ 8519944352 నెంబర్‌లలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్‌చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి, ఆర్‌డీవో అమరేందర్ పాల్గొన్నారు.